పెన్నానదిలో ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

సోమశిల జలాశయంలోకి వరద నీరు

-పెన్నానదిలో నీటి ఉధృతి

ప్రజాశక్తి-చెన్నూరు

శ్రీశైలం జలాశయం అనుబంధంగా పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం జలాశయం వరద నీరును నంద్యాల సమీపంలో కుందూ నదిలోకి వదలడంతో అక్కడ నుంచి వల్లూరు మండలం ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద పెన్నా నదికి చేరుతోంది. ఆదినిమాయపల్లి ఆనకట్ట ద్వారా చెన్నూరు మీదుగా ప్రవహిస్తూ సోమశిల జలాశయంలోకి వరద నీరు పరుగులు పెడుతోంది. ప్రస్తుతం పెన్నా నదిలో 10వేల 520 క్యూసెకుల వరద నీరు ప్రవహిస్తోంది. ఐదు రోజులుగా పెన్నా నదిలో పదివేల క్యూసెకులకు తగ్గకుండా నీరు సోమశిల జలాశయంలోకి వెళ్తోంది. వల్లూరు మండలం ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద నుంచి కడప మెయిన్ కెనాల్ కు 150 క్యూసెక్కులు పైబడి కెసి కెనాల్ అధికారులు వదులుతున్నారు. కడప, పాత కడప, చెన్నూరు మండలంలో కెసి కెనాల్ ఆయకట్టులో నీటిని రైతులు వినియోగిస్తున్నారు. పెన్నా నదిలో వరద నీటి ప్రవాహాన్ని ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద కెసి కెనాల్ ఇఇ జమాల్ వల్లి వారి సిబ్బంది నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడూ అంచనా వేస్తున్నారు. అలాగే చెన్నూరు వద్ద కొండపేట, చెన్నూరు .పెన్నా నది వంతెన పైనుంచి చెన్నూరుకు చెందిన సెంట్రల్ వాటర్ కమిషనర్ అధికారులు వారి సిబ్బంది నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. పెన్నా నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో నదిలోకి ఎవరు దిగొద్దని మండల రెవెన్యూ అధికారులు ఆదేశించారు.

పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దాం

రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

78వ స్వాతంత్ర్య దినోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి ఫరూఖ్

జాతీయ జెండాను ఎగురవేస్తున్న మంత్రి ఫరూఖ్, కలెక్టర్ శివశంకర్

పోలీసు జాగిలం నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలతో ప్రజ విశ్వాసం, అభిమానం చూరగొని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఓట్లు వేసి గెలిపించారని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశం వినిపించారు. జాతిపిత మహ్మాత గాంధీ, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌తో పాటు ఎందరో అమరవీరులు చేసిన ఎనలేని త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ అభివృద్ధి పథకాలను వందశాతం అమలు చేస్తూ సమర్ధవంతమైన పాలనను సిఎం చంద్రబాబు నాయులు అందిస్తున్నారని తెలిపారు. అత్యంత భయకంపితులను చేసి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండవ సంతకం చేశారని తెలిపారు. వృద్దులకు, వితంతులులు, ఒంటరి మహిళలకు అండగా నిలిచే విధంగా పించన్లను రూ.3 వేల నుంచి రూ.4వేలకు, విభిన్న ప్రతిభావంతులకు రూ.6వేల నుంచి రూ.10వేల వరకు ఇస్తున్నారని చెప్పారు. జిల్లాలో రాబోయే 40 రోజులలో గండికోట రిజర్వాయర్, మైలవరం, చిత్రావతి,పైడిపాలెం ప్రాజెక్టులలో 40 టిఎంసిల పూర్తి స్థాయి నీటిమట్టాన్ని నింపి తద్వారా 2లక్షల 35వేల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తామని పేర్కొన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు కింద అనుబంధ రిజర్వాయర్‌లో రాబోయే 70 రోజులలో పూర్తి స్థాయి నీటిమట్టానికి నీరు నింపుతామని తెలిపారు. ఈ సీజన్‌లో జిల్లా సాధారణ వర్షపాతం 220.6 మిల్లీమీటర్లు కాగా ఇప్పటివరకు 225.9 మి.మీ.వర్షపాతం నమోదైందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 2024 ఖరీఫ్ సీజన్‌కుగాను పంటల సాధారణ విస్తీర్ణం 75,189 హెక్టార్లు కాగా అందులో 21,071 హెక్టార్లు సాగులోకి తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతం ఆయా పంటలకు సంబంధించి ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. వ్యవస్తాయంలో అధిక దిగుపడులు సాధించే లక్ష్యంతో పొలంబడి, పొలం పిలుస్తుంది కార్యక్రమాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ 30 నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.4,485 కోట్లు అన్నారు. రూ.6,612 కోట్లు రుణాలు మంజూరు చేసి 147శాతం ఆర్థిక ప్రగతిని సాధించామని చెప్పారు. రైతన్నలు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలని మిల్లర్ల ప్రవేయం లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 4,17,339 మంది మహిళలతో 41,986 స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశామని చెప్పారు. వీరికి బ్యాంక్ లింకేజి రుణాలు, పలు రకాల అభివృద్ధి,సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తూ మహిళా సాధికారత దిశగా ముందుడుగు వేస్తున్నామన్నారు. జిల్లాలోని 2,389 అంగన్వాడీ కేంద్రాల్లో 74,666 మంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అమృతతుల్యమైన మెరుగైన పోషక విలువలతో కూడిన బాల సంజీవని కిట్స్‌ను ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వందరోజుల్లో 10, 285 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకు ఒంటున్నామని చెప్పారు. జిల్లాలో 2020 పాఠశాలల్లో 1,29,799 మంది విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని సంతృప్తి కరంగా అమలు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు విద్యా కిట్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అన్న క్యాంటిన్‌ల ద్వారా రూ.5కే రుచికరమైన భోజనం, టిఫెన్ అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ శివశంకర్, ఎస్‌పి హర్షవర్ధనరాజు, జెసి అదితి సింగ్, ఎంఎల్‌ఎ మాధవి, అధికారులు పాల్గొన్నారు. **వివిధ శాఖల ప్రగతి శకటాల ప్రదర్శన :** పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖల శకటాల ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పశుసంవర్ధకశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా, నగర పాలక సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ, మహిళ రక్షణ, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ, విద్యాశాఖ, సమగ్ర శిక్ష, విద్యుత్ శాఖ, ఇందనవనరులశాఖ, అటవీశాఖ, అగ్నిమాకశాఖ శాఖ శకటాలు ప్రదర్శించారు. **కన్నుల పండువగా సాంస్కృతిక కార్యక్రమాలు :** స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో గురువారం ఉదయం కన్నుల పండువగా ప్రారంభమైన 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణీయంగా నిలిచాయి. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారి హే వతన్ మెరి వతన్ పాట, చెమ్మమీయపేట ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ వారి జన్మభూమి పిలిస్తోంది పాట, మున్సిపల్ హై స్కూల్ మెయిన్ వారి గండికోట థీమ్ సాంగ్.జాతీయ సమైక్యత పై నత్య ప్రదర్శన చేశారు.

కూరగాయల స్టాల్‌ను పరిశీలిస్తున్న మంత్రి, కలెక్టర్, జెసి

బైక్‌లో విన్యాసం..

ప్రదర్శన చేస్తున్న అటవీశాఖ శకటం

పెరేడ్ గ్రౌండ్‌లో విన్యాసాలతో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జంప్ చేస్తున్న పోలీసు జాగిలం

చిత్రలేఖన చిత్రాల ప్రదర్శన ఏర్పాటు

ప్రజాశక్తి - కడప అర్బన్

బాలోత్సవ చిత్రలేఖన పోటీలను సందర్శిస్తున్న కమిషనర్

స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాల సందర్భంగా జెవివి ఆధ్వర్యంలో ఈనెల 11న కడప బాలోత్సవంలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు వేసిన చిత్రాల్లో ఎన్నిక చేసిన కొన్ని చిత్రాల ప్రదర్శనను కడప కార్పొరేషన్ కమిషనర్ నందన్ , ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ వీర సుదర్శన్ రెడ్డి, అధ్యక్షులు గోపాల్ చిత్రలేఖన ప్రదర్శనను ప్రారంభించారు .ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పిల్లల్లోని సృజనాత్మక శక్తిని బయటికి తీసుకువచ్చే ఇటువంటి కార్యక్రమాలను బాలోత్సవ కమిటీ నిర్వహించడం సంతోషదాయకమన్నారు. జాతీయ నాయకులు, భారత సంస్కృతి పై విద్యార్థుల అవగాహన పెంపొందించుకోవడానికి ఈ చిత్రలేఖన పోటీలు ఉపయోగ పడతాయన్నారు. ఇటువంటి కార్యక్రమాలు అప్పుడప్పుడు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలు కలలపట్ల అభిరుచి కలిగి ఉంటారని పేర్కొన్నారు. అది భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని తెలిపారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1 లాంటి పరీక్షల్లో ఎక్స్ట్రా కరికులర్ ఆక్టివిటీస్ కింద ఇటువంటివి ఇంటర్వ్యూలో అడుగుతారని చెప్పారు. కార్యక్రమంలో రాజశేఖర్ రాహుల్, సునీత,సరస్వతి, అరుణ,వెంకటేశ్వర్లు, మధుసూదన్ పాల్గొన్నారు.

యుద్ధ వీరుల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశం కోసం పోరాటం చేసిన యుద్ధ వీరుల సేవలు మరువలేనివని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ప్రముఖ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. గురువారం విద్యాసాగర్ ఆర్థరైటిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యుద్ధ వీరులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలే కదలికకు కీలకం అనే నినాదంతో మోకాళ్ల కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలిగిస్తున్నామని పేర్కొన్నారు. శస్త్ర చికిత్స తరువాత నొప్పి నుంచి విముక్తి పొంది సాధారణ జీవితం గడిపేలా చేస్తున్నామని తెలిపారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యుద్ధ వీరులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మోకాళ్ళ శాస్త్ర చికిత్సను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. పేదలు ఎవరైనా వైద్య ఖర్చులు భరించలేక పోతే సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తామని తెలిపారు. ఇండో-పాకు యుద్ధంలో పాల్గొన్న బ్రహ్మానంద రెడ్డి, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న లక్ష్మీనారాయణను సన్మానించారు. కార్యక్రమంలో షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీ లక్ష్మీ, యోగా నిపుణులు డాక్టర్ రంగనాథరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, మోకాళ్ళ శస్త్ర చికిత్స చేయించుకున్న వృద్ధులు పాల్గొన్నారు.

యుద్ధ వీరుల సన్మాన సభలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

కోదండ రాముడి సన్నిధిలో మంత్రి సతీమణి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఆంధ్రుల అయోధ్య, ఆంధ్ర భద్రాచలం ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి ఇందిర గురువారం సందర్శించారు. ఆమెకు ఆలయ అర్చకులు లాంఛనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. ముత్యాల తలంబ్రాలు తీర్థ ప్రసాదాలు అమ్మవారి చీర జాకెట్ అందజేశారు, కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. **కడప అర్బన్:** నగరంలోని బిల్డప్ వద్ద వెలసి ఉన్న శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారిని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సతీమణి ఇందిరా దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ నిర్వాహకులు దుర్గాప్రసాద్ దంపతులు సాదర స్వాగతం పలికి అమ్మవారి పట్టువస్త్రాలు అందించారు.

చెన్నూరు సిఐగా పురుషోత్తమ రాజు

ప్రజాశకి-చెన్నూరు

మండల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆర్. పురుషోత్తమరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యం అక్రమ రవాణా, మట్కా, గంజాయి , సాంఘిక కార్యక్రమాలు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతకు సకరించాలని ఆయన కోరారు.

డ్రాగా ముగిసిన విశాఖపట్నం, కృష్ణా జట్ల మ్యాచ్

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్-19 గ్రూపు -బి అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో విశాఖపట్నం, కృష్ణా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈమ్యాచ్‌లో విశాఖపట్నం మొదటి ఇన్నింగ్స్‌లో 480 పరుగులు చేసింది. ఐదు వికెట్ల నష్టానికి 144 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 68.2 ఓవర్లలో 240 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని శ్రీ నిచ్చె 92, ధనుష్ 38 పరుగులు చేశారు. విశాఖపట్నం జట్టులోని ఎం. యువన్ 4, ఎన్. వి. ఎస్. జె. రోహిత్ 3, పి.డి. రచిత్ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు ఆట ముగిసే సమయానికి 34.4 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 136 పరుగులు చేసింది. ఆ జట్టులోని జిహెచ్ వర్మ 58, బి. పరం వీర్ సింగ్ 51 పరుగులు చేశారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా ఇన్‌ఛార్జి ఎస్.ఎం.డి.ఫరూఖ్ ప్రశంసా పత్రాలు అందజేశారు. గురువారం పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్, ఎస్‌పి, జెసితోపాటు జిల్లాలోని అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

మంత్రి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డిఆర్ఓ

117 జిఓను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి -కడప అర్బన్

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

రాష్ట్రంలో అమలు చేస్తున్న 117 జీవో ఫలితంగా రాష్ట్ర విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం సడలిపోతుందని, దీని వల్ల ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోతున్నాయని, పరిస్థితులు విషమించకముందే ప్రభుత్వం మేల్కొని జీవో రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, కడప ఎమ్మెల్యే మాధవి కోరారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కడప ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, పెరిగిన పనిభారంతో బాటు సమస్యలు పరిష్కారంకాక ఉపాధ్యాయుల అసంతృప్తి తీవ్రస్థాయిలో ఉందని తెలిపారు. సమ్యలకు తగిన పరిష్కారం చూపే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని కోరారు. ప్రధానంగా జీవో 117ను రద్దు చేసి జీవో 53 ప్రకారం టీచర్లను కేటాయించాలని, ప్రీప్రైమరితోపాటు 1 నుంచి 5 తరగతులను ఒకే పాఠశాలగా నడపాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు చేయాలని కోరారు. హైస్కూలల్లో రెండు మీడియాలను సమాంతరంగా కొనసాగించాలని, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని, తెలిపారు. హైస్కూల్‌ల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని, ఒక కిలోమీటర్ పైబడి దూరం నుంచి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. స్థానిక ప్రాంతాల పరిస్థితులను బట్టి మధ్యాహ్న భోజన పథకం మెనూ సవరించాలని, మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో పోస్టులను అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు, బదిలీలు వెంటనే జరిపించాలని చెప్పారు. పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కోవిడ్ సమయంలో మరణించిన మోడల్ స్కూల్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలని, సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేసి పిజిటిలకు జూనియర్ లెక్చరర్ హోదా కల్పించాలని తెలిపారు. ఎయిడెడ్ నుంచి స్థానిక సంస్థలు, ప్రభుత్వ పాఠశాలల్లో అబ్జర్బ్ అయిన ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఎయిడెడ్ పాఠశాలల ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. మినిమమ్ టైంస్కేల్ ఉపాధ్యాయులు, సిఆర్‌ఎంటిల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, ప్లస్ టూ పాఠశాలల్లోని పిజిటి పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలని పేర్కొన్నారు. పాఠశాలలకు రావాల్సిన అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలని, విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలని, వేసవి సెలవులలో నాడు-నేడు, ప్లస్ టూ తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరు చేయాలన్నారు. పై సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, నాయకులు కృష్ణారెడ్డి, మజ్జారి చెన్నకేశవులు, కొండయ్య, బత్తుల చంద్రశేఖర్, గోపీనాథ్, వీరనారాయణ పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

కడప అర్బన్/కడప : వైవియూలో .. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, పూర్వ సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొని, జాతీయగీతాన్ని ఆలపించారు. కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో జాతీయ జెండాను ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీంబాష ఎగురవేశారు. జెవివి, వృక్ష శాస్త్ర విభాగం సంయుక్తంగా స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల చాయ చిత్ర ప్రదర్శన ఏర్పాటు

చేశారు. ఎల్ఐసి కడప డివిజన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎస్డిఎం జి.కె.ఆర్.వి.రవికుమార్ ఎగురవేశారు. ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ వారు నిర్వహిస్తున్న మదరసా ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్లో జాతీయ జెండాను హ్యూమన్ రైట్స్ డైరెక్టర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. జనసేన పార్టీ కార్యాలయంలో కడప అసెంబ్లీ ఇన్ఛార్జి సుంకర శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేశారు. **ఆర్ట్స్ కళాశాలలో..** 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడాపోటీలు, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అందరికి ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ సి సి కేడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు. **వైసిపి జిల్లా కార్యాలయంలో..**కడప నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్‌లు, కో–ఆప్షన్ మెంబర్లు, ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు. **జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...** నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతమ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో వెంకటరమణారెడ్డి, సయ్యద్ సలావుద్దీన్, మామిళ్ళ బాబు, పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కోటపాటి లక్ష్మయ్య, సుశీల్, కదిరి ప్రసాద్ గౌడ్, విజయ్ కుమార్,

శేఖర్, కోపూరి శ్రీనివాసులు, గౌస్ మొహిద్దీన్, ఆయుబ్, గౌస్ పీర్, హమీద్, రామ గంగిరెడ్డి, ధర్మారెడ్డి పాల్గొన్నారు. **లోహియా నగర్‌లో..** కడప మండలం ఎంపిపి ఎస్ లోహియా నగర్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వై సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బేడా బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీమతి లీలావతి,వైస్ చైర్మన్ ఆంజనేయులు పాల్గొని జెండా ఆవిష్కచించారు. **తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...** జిల్లా తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం కడప నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బండారు సూర్యనారాయణ ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు, కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు డాక్టర్ బండారు శ్రీనివాసులు, పల్లా బాలచౌడన్న, ఉపాధ్యక్షులు చౌడం సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, గౌరవ అధ్యక్షులు దోండ్ల వెంకటరమణ, బొలిశెట్టి వెంకటస్వామి, గుండ్లపల్లి ఆంజనేయులు, కందికండి రమేష్ బాబు, బండి కృష్ణయ్య, కొరకూటి వెంకటసుబ్బన్న, ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసులు సుంకర శివశంకర్ పాల్గొన్నారు. **కలసపాడు :** మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ చిరంజీవి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, చిత్త, రాజశేఖర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ చిత్త బాల్‌రెడ్డి, జయమ, ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ప్రభావతి, ఉపాధ్యాయులు, పిఇటిలు కొమల మేరి, ప్రసాదరావు, విద్యార్థులు పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** మండల కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, సచివాలయాలు కార్యాలయాల్లో మువ్వల జెండా ఎగరవేశారు. విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు వేడుకలకు హాజరైన ప్రజలు రాజకీయ నాయకులు విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఆటలు పోటీలు విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. తహశీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడిఒ, ఇన్‌ఛార్జి శ్రీధర్, ఎంఇఒ వెంకట్రామిరెడ్డి ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు, భారత్ మహిళ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ ఫరూక్ అహ్మద్, అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, సిఐలు జాతీయ జెండాను ఎగరవేశారు. **బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..** స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక బిసి సంక్షేమ సంఘ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రమ్ యాదవ్, గౌరవాధ్యక్షులు పి. గురుస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నటరాజ్, ఉపాధ్యక్షులు కళ్యా సుధాకర్, ఎస్ శ్రీనివాసులు, పస్తం అంజి మునిరత్నం గౌడ్, ఆర్ల గంగయ్య, బాబయ్య, రామచంద్రయ్య, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ పెద్ద రంగయ్య, ఆఫీస్ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, రానా ప్రతాప్, మల్లికార్జున, నగర కమిటీ ఉపాధ్యక్షులు టీ.మల్లికార్జున్ యాదవ్, టీ. శ్రీనివాసులు ముదిరాజ్, ఎం. ఓబయ్య యాదవ్ పాల్గొన్నారు. **ఒంటిమిట్ట :** మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, సిఐ, పోలీస్ స్టేషన్ పంచాయతీ కార్యాలయం,

ప్రాథమిక పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జెండా ఆవిష్కరణ సమర్పించారు. **గోపవరం :** బద్వేలు మండలం పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యా కమిటీ చైర్మన్ జి.రాజేశ్వరితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.పెంచలయ్య, మాదన విజయ కుమార్, విద్యా కమిటీ వైస్ చైర్మన్ పెంచలమ్మ, ఉపాధ్యాయులు టి.వి.సుబ్బారావు, పి.సుబ్బరాయుడు, ఎస్.వరలక్ష్మి, ఎస్.గౌస్ బాషా, వై.రామ్మోహన్, గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుబ్బారెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు. **చెన్నూరు :** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి జనగణమన, వందేమాతరం గీతాలను ఆలపించారు. చెన్నూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సర్పంచ్ సిద్ది గారి వెంకటసుబ్బయ్య నేతృత్వంలో జాతీయ జెండాను ఎగరవేశారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చీర్ల సురేష్ బాబు, పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ పురుషోత్తం రాజు, ఎంఆర్‌సి కార్యాలయం ఎదుట ఎంఇఒ– 2 సునీత జాతీయ పతాకం ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో జీవన్ చంద్రశేఖర్ జాతీయ జెండా ఎగురవేశారు. **ప్రొద్దుటూరు :** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రొద్దుటూరులో గురువారం ఘనంగా నిర్వహించారు. జిన్నా రోడ్డులోని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజె) కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. ముఖ్య అతిథిగా ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్‌సలీం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిజె జిల్లా అధ్యక్షులు జాకీర్‌ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుసేన్‌బాషా, కార్యదర్శి మహమ్మద్‌రఫి, ఉపాధ్యక్షులు నజీర్‌అహ్మద్, మీడియా కార్యదర్శి

అస్లం, జమాతె ఇస్లామి జిల్లా అధ్యక్షుడు హుసేన్‌అహ్మద్, పట్టణ అధ్యక్షులు షఫీ పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలలో జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగ తులసి ప్రసాద్, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ గుర్రప్ప, శ్రీ వివేకానంద హై స్కూల్‌లో కరస్పాండెంట్ ఖాదరవల్లి, ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఎపిఒ జయభారతి, ఎమ్మార్సీ భవనంలో

ఎంఈఓ–2 శారద జెండాను ఎగురవేశారు. గురజాల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.10వేలు నగదు ప్రోత్సాహకాలను ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి పంపిణీ చేశారు. **వేంపల్లె :** వేంపల్లెలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. మక్కా మాస్ కమిటీ ఆధ్వర్యంలో మదరసాలో, మసీదు కమిటీ అధ్యక్షుడు ఆసీఫ్, షెక్షావలి జెండాను ఎగురవేశారు. శ్రీచైతన్య పాఠశాలలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, ఉషాకిరణ్ పాఠశాలలో రమణారెడ్డి, నారాయణ పాఠశాలలో నారాయణ రెడ్డి, పోలీసుస్టేషన్‌లో సిఐ సురేష్‌రెడ్డి, శ్రీనివాస పాఠశాలలో కేశవులు, టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, గ్రంథాలయంలో లైబ్రరీయన్ వనజా కుమారి, సంసిద్ధ్ పాఠశాలలో కరస్పాండెంట్ సతీష్‌రెడ్డి, వికాస్ పాఠశాలలో కరస్పాండెంట్ రఫియా, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సంపతి దివిజా, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ హరినాథ్‌రెడ్డి, ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఒలు సాధిక్, స్టాలిన్ జెండా వందనం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. **ఖాజీపేట :** మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీపీ అబూబకర్ సిద్దిక్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీడీవో వెంకటరమణ, కార్యాలయ సిబ్బంది జెండాను ఎగరవేసి

జాతీయ గీతాన్ని ఆలపించారు. స్థానిక రెయిన్బో పాఠశాల, విజేత, గౌతమ్, చైతన్య పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాహిత్య డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ సంజీవరెడ్డి జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖాజీపేట, మిడుతురులో వైద్యులు సుమన్, అర్చన జాతీయ జెండాను ఎగరవేశారు. **ముద్దనూరు :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో, పోలీసుస్టేషన్లో, అటవీశాఖ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి, సర్పంచులు, మండల అధికారులు జెండా ఆవిష్కరించి వందనం స్వీకరించారు. బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు 2024 పది పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి 500పైన మార్కులు సాధించిన వారికి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రూ.12,500, స్టేషన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివారెడ్డి రూ.8వేలు, మెయిన్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రూ.3వేలు నగదు బహుమతి అందజేసి సత్కరించారు. **పులివెందుల రూరల్ :** మండల పరిధిలో ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆహార విజ్ఞానశాస్త్ర, సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ జాతీయ పతకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ నివేదిత కొండేపూడి, అరుణ, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తిరెడ్డి, కె.సుబ్బారెడ్డి, ఎన్.వి.సుబ్బారెడ్డి, పిడి డాక్టర్ రాజశేఖర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.సూర్యనారాయణరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. నల్లపురెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ లిఖిత ఆధ్వర్యంలో జాతీయ జెండా అవిష్కరణ చేశారు. సిబ్బంది సతీష్‌కుమార్, సబీ రన్నీసా, సౌజన్య, చంద్రశేఖర్, నిర్మల, అంజనమ్మ, ఆశ, అశోక్ పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ విద్యాధరి విద్యాసంస్థల్లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సీఈవో భాను ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఇంట జాతీయ జెండా ఎగురవేస్తూ భారతీయుల గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చేరవేయడం ద్వారా దేశభక్తిని చాటాలన్నారు. ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్, కరస్పాండెంట్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. **వేముల :** మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ బీరం శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటీసీ కొగోటం బయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణలు జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పరిషత్ పాఠశాలల్లో సర్పంచ్ నాగప్ప, జడ్‌పిటిసి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మెన్ వెంకటేష్ జెండా వందనం చేశారు. **బ్రహ్మంగారిమఠం :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ

ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి, ఐదు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివెల రాజశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాల అవుతున్నా రోజుకు పదుల సంఖ్యలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, ఇంకెక్కడ స్వాతంత్ర్యం వచ్చినట్లు అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అమరవీరులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మల్లె రమేష్, మండల నాయకులు సోమిరెడ్డిపల్లె అరవింద్, దేవకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్, ఎంపిడిఒ, వెలుగు, ఉపాధి కార్యాలయాల్లో, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్‌రెడ్డి కరస్పాండెంట్ ఎల్.తరుణ్ ఇంద్రశేఖర్ జండా వందనం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ సుబ్బారాయుడు, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. **కొండాపురం :** మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థలలో నిర్వహించారు. ఆయాకార్యక్రమాల్లో తహశీల్దార్ మాధవ్‌కృష్ణారెడ్డి, ఎంపీడీవో నాగప్రసాద్, ఎంఈఓ పాల్గొన్నారు. ఏఐటీయూసీ కార్యాలయం, పోలీస్‌స్టేషన్లో పెండా వందనం చేశారు. **మైదుకూరు :** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని సమర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వ్యవసాయ కార్యాలయం, ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో ఆయా కార్యాలయ అధిపతులు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు, పిరమిడ్‌తోపాటు పలు విన్యాసాలు ప్రదర్శించారు. **చాపాడు :** దేశ నాయకుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎంపిపి టి.లక్ష్మమయ్య తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవ

వేడుకలను మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో ఎంపిపి జాతీయ జెండా ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ యామిని, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చిన్న పెద్దయ్య, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల ఆవరణలో సర్పంచుల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ కమిటీ చైర్మన్లు జెండా వందనం చేశారు. అన్నవరం ప్రాథమిక పాఠశాలలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి జెండా వందనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఎంఇఒలు రవిశంకర్, వంశీకృష్ణ, ఉపాధి ఏపిఓ జగదీశ్వర్‌రెడ్డి, గ్రంధాలయ అధికారి శివశంకర్‌రెడ్డి, అధికారులు, ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **చక్రాయపేట :** ఐకమత్యమే మహాబలమని ఎస్ఐ జీవి కృష్ణయ్య పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్‌స్టేషన్ వద్ద జండా ఆవిష్కరణ చేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.విజయకుమారి, డిప్యూటీ తహశీల్దార్ కె.వెంకటరెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద జడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, ఎంపీడీవో సోమశేఖర్, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ షేక్ రంతుబాషా, విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఇఒ–2 టి.రవికుమార్, పారిశ్రామిక శిక్షణ కేంద్రం వద్ద ప్రిన్సిపల్ వై.రాధాకృష్ణయ్య, బాలుర వసతిగృహం వద్ద సంక్షేమ అధికారి కె. కేశవులు, అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు, పిడి ఎల్లారెడ్డి, గండి క్షేత్రంలో ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వాములతోపాటు సిబ్బంది జండా ఆవిష్కరణ చేశారు. పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి శివారెడ్డి, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, కమిషనర్ ప్రమోద్‌కుమార్, వైస్ చైర్మన్‌లు ముళ్ల జానీ, ఆర్డీఒ కార్యాలయంలో ఆర్డీఓ, డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ హుస్సేన్ పీరా, కోర్టులో జడ్జి భార్గవి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో, జాన్స్, టికేఆర్ జీవనజ్యోతి, బాలాజీ, విశ్వజ్యోతి, పద్మావతి, ఎస్పీ డిగ్రీ కళాశాల, వివేకానంద జూనియర్ కళాశాలలో జెండా ఎగురవేశారు. **విగ్రహాల ఆవిష్కరణ..** స్వాతంత్ర సమరయోధుడు

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, ప్రముఖ కవి యోగి వేమారెడ్డి విగ్రహాలను రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, వైసిపి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, ప్రముఖులు ఆష్కరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గండికోట కెన్యాన్‌పై యాభై అడుగుల పొడవు గల జెండాను వెయ్యి అడుగుల ఎత్తులో రోప్ వే ద్వారా జిప్ లైనింగ్‌పై జమ్మలమడుగుకు చెందిన సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పాలా నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో లెఫ్టినెంట్ రాజు ఎన్‌సిసి విద్యార్థులతో సాహసోపేతమైన జాతీయతను చాటారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- కడప సిటీ

అంకితభావంతో పని చేయడం ద్వారానే గుర్తింపు, గౌరవం లభిస్తాయని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. గురువారం నగరంలోని అరుణాచల ఆస్పత్రిలో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ నిరతిని కొనియాడారు. దేశభక్తితో అంకిత భావంతో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి

ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా అరుణాచల ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల నియమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులను, ఆస్పత్రి సిబ్బందిని అభినందించారు కార్యక్రమంలో అరుణాచల ఆస్పత్రి సిఇఒ జంగా కోటి రెడ్డి, కార్డియాలజిస్ట్ డాక్టర్ రెడ్డప్ప గారి నిరంజన్ రెడ్డి , గైనకాలజిస్ట్ డాక్టర్ రెడ్డప్ప గారి మమతేశ్వరి, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సోహెల్ మాలిక్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రింటర్, స్కానర్, మైక్ వితరణ

పులివెందుల రూరల్ :పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్)కు స్వాంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా పాఠశాల పూర్వ విద్యార్థులు 1974–75 బ్యాచ్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త నరెడ్డి శివప్రకాష్ రెడ్డి ప్రింటర్ కమ్ స్కానర్, మైక్‌సెట్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి ఈ ఏడాది 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

అన్న క్యాంటీన్‌కు రూ.10 వేలు విరాళం

పులివెందుల రూరల్ : పట్టణంలోని శేషారెడ్డి స్కూల్ సమీప ప్రాంతంతో ఉండే కె.రాజగోపాల్‌రెడ్డి (రిటైర్ టీచర్) పేదల కడుపు నింపే అన్న క్యాంటిన్‌కు రూ.10వేలు నగదును టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రానాథ్‌రెడ్డికి గురువారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనర్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, రాష్ట్ర కార్యదర్శి తుగట్ల మధుసూదన్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసీం వల్లి, నాయకులు కొమరా నాగరాజు, శనివారపు భాస్కర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

నేడు పాఠశాలలకు ఐచ్ఛిక సెలవు

చాపాడు : మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూళ్లకు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం ఐచ్ఛిక సెలవు కల్పిస్తున్నట్లు ఎంఇఒలు రవిశంకర్, వంశీకృష్ణ తెలిపారు. ఉపాధ్యాయులు బయోమెట్రిక్ అటెండెన్స్‌లో ఐచ్ఛిక సెలవును నమోదు చేసుకోవాలని తెలిపారు. సెలవుపై విద్యార్థులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.

మహిళలకు రక్షణ ఏదీ..?

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పసి పిల్లలు మొదలుకొని ముసలి వారి వరకు మహిళలకు ఇంటబయట రక్షణ లేదని, ఇందుకు నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో మైనర్ బాలురు మైనర్ బాలికపై చేసిన అత్యాచారం.. కలకత్తాలో మెడికల్ విద్యార్థినిపై జరిగిన అత్యాచారం నిదర్శనమని చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సర్కిల్లో మహిళలపై అత్యా చారాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. పలు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, కడప

E.P.No. 34/2024
IN
O.S.No.756/2022

వల్లూరు నాగసుబ్బమ్మ, భర్త, వి.కొండయ్య, వయస్సు 54 సం॥, కూరగాయల వ్యాపారం, నివాసం: డోర్ నెం.91/2010, కొన్నేపల్లి H/o. బాలిపల్లి గ్రామం, చింతకొమ్మదిన్నె మండలం, వైఎస్ఆర్ జిల్లా. ...వాది/D.Hr.

Vs

జి.లక్ష్మిదేవి, భర్త జి.వెంకటసుబ్బయ్య, వయస్సు 56 సం॥, నివాసం డోర్ నెం.1/113, శంకర్ రెడ్డి వీధి, ఐటిఐ దగ్గర, కడప సిటి, వైఎస్ఆర్ జిల్లా. ...ప్రతివాది/J.Dr.

ప్రతివాది/J.Dr.కు నోటీసు

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, పై కేసు మీ హాజరు కొరకు 12.09.2024వ తేదీన ఉదయం గం.10.30 ని.లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా వున్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//

కె.విజయక్రిష్ణ, బి.ఎ.,ఎల్.ఎల్.బి.
పిటిషనర్ తరపు న్యాయవాది,
సెల్: 9959887870.

IN THE COURT OF M.A.C.T-CUM-PRINCIPAL DISTRICT JUDGE : KADAPA

M.V.O.P.No. 188/2024

ఎస్.లక్షుమయ్య, S/o సుబ్బయ్య, డోర్‌నెం.2/45,ఎస్సీ కాలనీ, కొండూరు గ్రామం, అట్లూరు మండలం, కడప జిల్లా. ...వాది

Vs

లోమెత సురేష్‌కుమార్ @ సూరి, S/o జోసఫ్, ఆటో డ్రైవర్, బైబిల్ మిషన్ చర్చి దగ్గర, Opp. చిన్నచౌక్, ఎస్టీ కాలని, అశోక్‌నగర్, కడప జిల్లా. ...ప్రతివాది నెం.3

నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా పై తెలిపిన వాది మీ పైన పై కోర్టులో Sec.166 M.V. ఆక్ట్ క్రింద నష్టపరిహారం కేసు వేసి వున్నారు. సదరు కేసు వాయిదా 27.8.2024 వున్నది. మీకు ఆక్షేపణలు వున్న ఎడల పైకోర్టులో 27.8.2024 ఉదయం 10.30లకు స్వయము గా కాని, వకీలు ద్వారా కాని ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

పి. అబ్బాస్‌ఖాన్
న్యాయవాది,
కడప.